★యన్.టి.ఆర్. జిల్లా పోలీసు ట్రాఫిక్ విభాగము , విజయవాడ

పత్రికా ప్రకటన★ ★తేది: 14-02-2025★

**"NTR Trust Euphoria Musical Concert" సందర్భముగా ట్రాఫిక్ ఏర్పాట్లు .**

ది:15-02-2025న సాయంత్ర 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు **"NTR Trust Euphoria Musical Concert"** ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం విజయవాడలో జరుగును. ఈ సందర్భంగా గౌరవ ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రులు, ఇతర ముఖ్య అతిధులు వచ్చు సందర్భముగా ఈ క్రింది పేర్కొనబడిన ముఖ్య కూడళ్లలో ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉండు నిమిత్తం 15.02.2025 మధ్యహాన్నం 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్ ను వివిధ మార్గాలలో ప్రజల సౌకర్యార్ధం దారి మళ్ళించడం జరుగుతుంది. కావున ప్రజలందరు సహకరించవలసిందిగా విజ్ఞప్తి.

**ప్రజలకు సూచనలు:**

1. మధ్యహాన్నం 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు కంట్రోల్ రూమ్ వైపు నుండి బెంజ్ సర్కిల్ వైపుకు వెళ్ళు అన్నీ వాహనములను.
   - ఆర్.టి.సి. వై జంక్షన్ నుండి ఏలూరు రోడ్ మీదుగా స్వర్ణ ప్యాలస్ , దీప్తి సెంటర్ చుట్టుగుంట , పడవలరేవు, గుణదల, రామవరప్పాడు రింగ్ మీదుగా బెంజ్ సర్కిల్ వైపుకు మళ్లింపబడును.
   - ఆర్.టి.సి. వై జంక్షన్ నుండి బందర్ లాకులు, రాఘవయ్య పార్క్, పాత ఫైర్ స్టేషన్ రోడ్, అమెరికన్ హాస్పిటల్, మసీద్ రోడ్ ,నేతాజీ బ్రిడ్జ్, గీతానగర్, స్క్యూ బ్రిడ్జ్ మీదుగా బెంజ్ సర్కిల్ వైపుకు పంపబడును.
2. బెంజ్ సర్కిల్ వైపునుండి బందర్ రోడ్ లోనికి వచ్చు వాహనములను బెంజ్ సర్కిల్ నుండి ఫకీర్ గూడెం – స్క్యూ బ్రిడ్జ్– నేతాజీ బ్రిడ్జ్– బస్టాండ్ వైపుకి మళ్ళించడం జరుగుతుంది.
3. రెడ్ సర్కిల్ నుండి ఆర్.టి.ఎ. జంక్షన్ మరియు శిఖామణి సెంటర్ నుండి వెటరినరీ జంక్షన్ వరకు ఏ విదమైన వాహనములు అనుమతించబడవు.
4. బెంజ్ సర్కిల్ నుండి డి.సి.పి. బంగ్లా కూడలి వరకు( **యం. జి. రోడ్ నందు** ) మధ్యహాన్నం 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు వరకు ఆహ్వానితులను మాత్రమే అనుమతింపబడును.

**ఆర్. టి.సి. సిటీ బస్సులు మళ్లింపుల మార్గము:**

1. మధ్యహాన్నం 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు వరకు ఆర్.టి.సి "వై" జంక్షను నుండి బెంజ్ సర్కిల్ వైపుకు ఆర్.టి.సి బస్సులు అనుమతించబడవు.
2. ఆర్.టి.సి. "వై" జంక్షను నుండి బందరు రోడ్డు మరియు రూట్ .నెం.5 లో వెళ్ళు ఆర్టిసి సిటీ బస్సులు ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు రింగ్ వరకు వెళ్ళి అక్కడనుండి బెంజ్ సర్కిలు వైపుకు వెళ్లవలయును.

**★ NTR Trust Euphoria Musical Concert" కు విచ్చేయు ప్రేక్షకుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన పార్కింగ్ వివరములు★.**

| | | | |
|---|---|---|---|
| 1. | ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం లోపల గేటు – 2 ప్రక్కన | టేబుల్ ప్లాటినం, గోల్డ్ పాస్ హోల్డర్స్ | కార్లు |
| 2. | ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం గేటు – 4 ప్రక్కన | ఫాన్ పిట్ మరియు గోల్డ్ పాస్ హోల్డర్స్ | కార్లు |
| 3. | సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్ | ప్లాటినం పాస్ హోల్డర్స్ | కార్లు |
| 4. | ప్రభుత్వ అధికారులు మరియు పోలీసు వారి కొరకు | కమాండ్ కంట్రోల్ వద్ద | కార్లు, బైకులు |
| 5. | బిషప్ అజరయ్యా స్కూల్ మైదానము | ఫాన్ పిట్ మరియు గోల్డ్ పాస్ హోల్డర్స్ | కార్లు, బస్సులు |

| | | | |
|---|---|---|---|
| 6. | సి.యస్.ఐ.చర్చి గ్రౌండ్ | గోల్డ్ మరియు సిల్వర్ పాస్ హోల్డర్స్ | కార్లు |
| 7. | స్టేట్ గెస్ట్ హౌస్ ఆవరణ | –do– | కార్లు |
| 8. | స్మృతివనం వెనుక ఖాళీ ప్రదేశము | –do– | కార్లు |
| 9. | యన్.టి.ఆర్. కలెక్టర్ వారి కార్యాలయము ఆవరణ | –do– | కార్లు |
| 10 | లెమన్ ట్రీ హోటల్ సెల్లార్ పార్కింగ్ , బందర్ రోడ్డు | –do– | కార్లు |
| 11 | పంచాయతీ రాజ్ HOD ఆవరణ, బందర్ రోడ్ | –do– | కార్లు |
| 12 | కాలుసు పార్ధసారధి గారి గెస్ట్ హౌస్ ఆవరణ, బందర్ రోడ్డు , స్వగృహా ఫుడ్స్ ప్రక్కన | అన్ని రకముల పాస్ హోల్డర్స్ | ద్విచక్ర వాహనములకు మాత్రమె |
| 13 | సబ్ కలెక్టర్ కార్యాలయము ఆవరణ , బందర్ రోడ్డు | గోల్డ్ మరియు సిల్వర్ పాస్ హోల్డర్స్ | కార్లు |
| 14 | రేడియో స్టేషన్ నుండి పోలీసు కమీషనర్ కార్యాలయము వరకు రోడ్డుకు ఒక ప్రక్కన | –do– | కార్లు |
| 15 | ఆర్&బి HOD కార్యాలయము ఆవరణ, బందర్ రోడ్డు | –do– | కార్లు |
| 16 | సిద్ధార్ధ పబ్లిక్ స్కూల్ గ్రౌండ్ , మోఘల్రాజపురం | –do– | కార్లు |
| 17 | సిద్ధార్ధ హోటల్ మేనేజ్మెంట్ ,మఘల్రాజపురం | –do– | బస్సులు |
| 18 | సిద్ధార్ధ ఆర్ట్స్ కాలేజీ మైదానము , మోఘల్రాజపురం | –do– | కార్లు |
| 19 | శాతవాహన కాలేజీ ఆవరణ , విశాలాంధ్ర రోడ్డు | | |

NTR Trust Euphoria Musical Concert" కు విచ్చేయు ప్రేక్షకులు వారి యొక్క వాహనములను వారు పొందిన పాస్ ల ఆధారంగా పైన తెలియచేయబడిన పార్కింగ్ ప్రదేశములలో మాత్రమె పార్క్ వలెనని తెలియ చేయడమైనది. వాహనములను ఎక్కడ పడితే అక్కడ స్టేడియం పరిసర ప్రాంతాలలో పార్క్ చేయరాదని విజ్ఞప్తి .

బెంజి సర్కిలు నుండి పోలీసు కంట్రోల్ రూమ్ వరకు స్టేడియం వద్ద ట్రాఫిక్ రద్దీని బట్టి ఇతర వాహనములను బందర్ రోడ్డులోకి అనుమతించ బడును.

**ట్రాఫిక్ విభాగం,**
**యన్.టి.ఆర్.జిల్లా కమీషనరేట్,**
**విజయవాడ నగరము.**